జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

బుధవారం 02-4-2025 పేజీలు : 7




5 లో..

## చొప్పదండి మున్సిపాలిటీలో 84 శాతం పన్ను వసూల్లు





# ఇల్లందకుంట దేవస్థానంపై

# ప్రభుత్వం చిన్నచూపు

- దేవస్థానానికి కమిటీ ఈ సంవత్సరం కూడా లేనట్టేనా...?
- 5రోజుల్లో బ్రహ్మోత్సవాలు... ఆలయ కమిటీ ఊసే లేదు.
- ఆలయ కమిటీకి కనీసం రెండేళ్ళ కాల వ్యవధి ఇస్తేనే ఆలయ అభివృద్ధి సాధ్యం
- 6ఏళ్లుగా అధికారుల పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలు..
- మాజీ మంత్రి ఈటల తోనే కమిటీ కనుమరుగు..
- ఈటల హయాంలోనే దేవస్థానం అభివృద్ధి
- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హామీలు ఎక్కడ....?
- టెంపుల్ సిటీ.. చిల్డ్రన్ పార్క్ నిర్మాణం ఎప్పుడో ...?
- 50లక్షల చౌరస్తా కి ముహూర్తం ఎప్పుడో ...? మండి పడుతున్న భక్తులు

ఇల్లందకుంట, ఏప్రిల్1(ప్రజా జ్యోతి):
ఇల్లందకుంట అపర భద్రాద్రి గా పేరుగాంచిన శ్రీ సీతా రామచంద్రస్వామి దేవస్థానానికి ఆలయ కమిటీ ఈ సంవత్సరం లేనట్టేనా...? మరో 5రోజుల్లో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుంది అయిన ఆలయ కమిటీ ఊసే లేదు... రేపు మాపు అనే సారికి ఆశావాహుల ఆశలు అడియాశలు గానే మిగిలాయి.. 2018లో పాలకవర్గ కమిటీ చైర్మన్ ఎక్కటి సంజీవరెడ్డి పని చేశారు. 2019లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కమిటీ ప్రకటించలేదు. 2020-21లో రెనోవేషన్ కమిటీ చైర్మన్ గా ఎక్కటి మధుసూదన్ రెడ్డి ని ప్రకటించిన కొవిడ్ వల్ల బ్రహ్మోత్సవాలు హంగులు ఆర్భాటాలు లేకుండా ఆలయ ప్రాంగణంలో కొంత మంది భక్తుల మధ్య కళ్యాణం జరిపించారు. 2019 నుంచి 2024 వరకు అధికారులు పర్యవేక్షణలోనే బ్రహ్మోత్సవాలు నిర్వహించారు.

6 లో..



మల్లాపూర్ ఏప్రిల్ 01, ప్రజాజ్యోతి:
మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం ఆలయాకమిటి సభ్యులు మహా అన్నదాన కార్యక్రమన్ని నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి జువ్వాడి కృష్ణారావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

4 లో..

## ఘనంగా లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణం

- హాజరైన జువ్వాడి కృష్ణారావు

## చరిత్రలో నిలిచిపోయే పథకం

## సన్నబియ్యం పంపిణీ పథకం

- పేదవాడి కడుపు నింపడానికై సన్నబియ్యం పథకం

-నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్

5



# రామగుండంలో 72.50 శాతం ఆస్తిపన్ను వసూలు

## 15వ ఆర్థిక సంఘం పెర్ఫార్మెన్స్ గ్రాంట్ కు అర్హత

**గోదావరిఖని , ఏప్రిల్ 1 (ప్రజా జ్యో)**

ఈ ఆర్థిక సంవత్సరం రామగుండంలో కార్పొరేషన్ లో 72.50 శాతం ఆస్తిపన్ను వసూలు అయింది.గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం ఆస్తిపన్ను వసూళ్ళలో రామగుండం నగర పాలక సంస్థ మెరుగైన పని తీరు కనబరిచింది.గత ఏడాది మార్చి 31 నాటికి 55.58 శాతం వసూలు కాగా ఈ ఏడాది 72.50 శాతం వరకు వసూలు కావడం గమనార్హం.ఐదు సంవత్సరాల స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి సగటు 12.09 శాతానికి మించి ఆస్తి పన్ను వసూళ్ల వృద్ధి రేటు సాధించిన మునిసిపాలిటీలకు మంజూరయ్యే 15వ ఆర్థిక సంఘం పెర్ఫార్మెన్స్ గ్రాంట్ పొందడానికి రామగుండం నగర పాలక సంస్థ అర్హత సంపాదించింది.పన్ను వసూళ్లలో రామగుండం నగర పాలక సంస్థ ఈ ఘనత సాధించడం వెనుక స్పెషల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,కమీషనర్ గా భాధ్యతలు నిర్వర్తిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ కృషి ఉంది.నగర పాలక సంస్థ నిర్వహణలో ప్రధాన పాత్ర పోషించే ఆస్తిపన్ను వసూళ్ళు అంతంత మాత్రంగా ఉన్న నేపథ్యంలో ఫిబ్రవరి లో స్పెషల్ డ్రైవ్ ప్రారంభించారు.ఏళ్ల తరబడి పేరుకుపోయిన మొండి బకాయిలను ముందుగా గుర్తించారు.బకాయిదారులకు నోటీసులు జారీ చేయడం,ఫోన్ ద్వారా సంక్షిప్త సందేశాలు తరచుగా పంపించడం తో స్పందన మొదలైంది.ప్రభుత్వం నుండి గ్రూప్ 4 నియామకాలు పూర్తయి కొంతమంది వార్డు అధికారులుగా కొత్తగా విధుల్లో చేరడం,రెవెన్యూ శాఖ నుండి వచ్చిన సిబ్బంది అందుబాటులో ఉండడంతో కమీషనర్ గా వ్యవహరిస్తున్న అదనపు కలెక్టర్ రెండు నెలల క్రితం విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకున్నారు.అంతకుముందు నగరంలోని అస్సెస్మెంట్ లన్నీ 22 రెవెన్యూ బ్లాకులలో భాగమై ఉండేవి.ఒక్కొక్క బ్లాకుకు ఒక బిల్ కలెక్టర్ వసూలు చేస్తుండే వాడు.అదనపు కలెక్టర్ ఆదేశాలతో అస్సెస్మెంట్ లన్నీ ఎలక్షన్ డివిజన్ల(ప్రాతిపదికన50డివిజన్లకు విభజించారు.అందుబాటులో ఉన్న సిబ్బందికి తోడు కొత్తగా నియామకాలు చేపట్టడం, వారికి విధులను కేటాయిస్తూ ఒక్కొక డివిజన్ కు ఒక్కొక్కరు చొప్పున




50 మందిని వార్డు అధికారులుగా నియమించారు.వారికి సహాయకులుగా కార్యాలయంలో అదనంగా ఉన్న సిబ్బందిని నియమించారు.ఉదయం 8 గంటల నుండే పన్ను వసూళ్ల పురోగతిని ఆన్ లైన్ మాధ్యమం ద్వారా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ కమీషనర్ సూచనలు చేస్తుండడం,వారాంతపు సమీక్షా సమావేశాలు తరచుగా నిర్వహించడం వల్ల సత్ఫాలితాలు వచ్చాయి.పారిశుధ్య వాహనాల ద్వారా వాడ వాడలా మైకులతో ప్రచారం చేయడం,ఫ్లెక్సీలు ముద్రించి ముఖ్య కూడళ్లలో ప్రదర్శించడం ఉపకరించింది.రాష్ట్ర ప్రభుత్వం కూడా 90 శాతం వడ్డీ మినహాయింపు ప్రకటిస్తూ ఆఖరి వారంలో ఉత్తర్వులు జారీ చేయడం మరింత కలిసి వచ్చింది.ఎక్కువ మంది ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఉగాది,రంజాన్ పండుగల సెలవు దినాల్లో కూడా పన్ను వసూలుకు సిబ్బంది పని చేసేలా కమీషనర్ చర్యలు తీసుకున్నారు.రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్ లల్లో అభివృద్ధి పనులు జోరుగా సాగుతుండటం,అన్ని మునిసిపల్ సేవలు మెరుగ్గా అ%శీ%దించడానికి చేపట్టిన చర్యలు ప్రజలు పన్నులు చెల్లించడానికి దోహదపడ్డాయి.తద్వారా ఈ దఫా పన్ను వసూళ్ల స్పెషల్ డ్రైవ్ విజయవంతమైంది.

# నీరు అందక పంటలు ఎండిపోతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుంది

### పంటలు కోతకు వచ్చేచివరి దశల్లో ఉన్నాయి. రైతుల పంటలను కాపాడి సాగునీటినిఅందించండి

### బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి

**కరీంనగర్ రూరల్,ఏప్రిల్ 01,ప్రజాజ్యోతి,,**

కరీంనగర్ రూరల్ గ్రామాల్లో,కొత్తపల్లిలో సాగునీరు లేక కోతకు వచ్చిన పంటలు కాపాడుకోవడానికి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారనీ, ప్రభుత్వం వెంటనే చివరి ఆయకట్టు వరకు నీటు అందించడానికి చర్యలు చేపట్టి, రైతుల పంటలను కాపాడాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి డిమాండ్ చేశారు.బిజెపి కిసాన్ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ రూరల్ మండలం,కొత్త పల్లిలో నీళ్లు లేక ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అన్నాడి రాజిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా ఇక్కడి ప్రాంతంలో ఉన్న డి 93 కాలువ ద్వారా నీరు అందక పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు.ఈ కాలువ ద్వారా ప్రధానంగా చివరి ఆయకట్టు గ్రామాల వరకు పొలాలకు నీరు అందక వందల ఎకరాలు నష్టపోయే పరిస్థితులు ఉన్నాయన్నారు.నీళ్లు లేక పంటను కాపాడుకోవడానికి రైతులు పడరాని పాట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.డి 93 కాలువకు అందవలసిన నీరు అందని కారణంగా , కాలువ మీద ఆధారపడి పంటలు వేసుకున్న రైతులు నీరు అందక నష్టాల పాలవుతున్నారని, ప్రస్తుతం ఇక్కడి ప్రాంతంలోని పంట పొలాలు ఎండిపోయే స్థితికి వచ్చాయన్నారు,ఇప్పటికైనా



ప్రభుత్వం స్పందించి డి 93 కాలువ కు సాగు నీటిని విడుదల చేసి, రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కొత్త పల్లి మాజీ ఎంపీపీ వాసాల రమేష్,మాజీ బిజెపి పట్టణ అధ్యక్షులు శేఖర్, లక్ష్మారెడ్డి నరసింహారెడ్డి, హరిప్రసాద్,మహేందర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సంపత్, బోనాల మోహన్,కిసాన్ మోర్చా జిల్లా నాయకులు చిట్యాల శ్రీనివాస్, వేముల చంద్రశేఖర్, రవి ప్రసాద్ ల తో పాటురైతులు పాల్గొన్నారు.

# ఫోటో స్టూడియోలు బంద్

**చొప్పదండి, ఏప్రిల్ 1( ప్రజా జ్యోతి):**

చొప్పదండి మండలంలో బుధవారం, గురువారం ఫోటో స్టూడియోలు బంద్ చేస్తున్నట్లు మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. ప్రింటింగ్, ఇంకు, పివిసి ధరలు విపరీతంగా పెరిగాయని, దీనివల్ల రేట్లు పెంచక తప్పడం లేదని అన్నారు.

పెరిగిన రేట్లు ఏప్రిల్ 4 నుండి అమలు అవుతాయని, వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పరామర్శ



**కరీంనగర్ రూరల్,ఏప్రిల్ 01,ప్రజాజ్యోతి**

జీకే యూత్ సభ్యులు వొల్లాల చందు గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు,విషయం తెలుసుకున్న మాజీ మంత్రి,ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మంగళవారం కొత్తపల్లి మండలం బావుపేట గ్రామంలోని మృతుడు వొల్లాల చందు గౌడ్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు,ఈ సందర్భంగా చందు చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు,ఎమ్మెల్యే వెంట కొత్తపల్లి మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత,మహేష్ గౌడ్,ఏంసి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెడ్డవేణి మధు,నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్,మాజీ ఎంపీటీసీలు మనోహర్,లక్ష్మణ్, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, నాయకులు శ్రీనివాస్ గౌడ్,దూలం ప్రకాష్ గౌడ్, మధుగౌడ్, గాలిపల్లి రవీందర్ లు ఉన్నారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**చొప్పదండి, ఏప్రిల్1( ప్రజాజ్యోతి):**

పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని మరోసారి రుజువైందని జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూప శ్యామ్ అన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు 13వ వార్డు రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీద ప్రజల కోసం నిరంతరం ఆలోచించే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. పేదలకు గూడు సౌకర్యం ఉండాలని ఇందిరాగాంధీ ఏనాడో ఆలోచించి కాలనీలు ఏర్పాటు చేశారన్నారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం



**కరీంనగర్ రూరల్,ఏప్రిల్ 01,ప్రజాజ్యోతి,**

కరీంనగర్ రూరల్ మండలంలోని దుర్శేడ్ గ్రామంలో మంగళవారం ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత సన్న బియ్యం పథకం పేదలకు ఒక వరంగామారనుందన్నారు,పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు,ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ గాజుల కిరణ్ కుమార్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి,కరీంనగర్ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంరెడ్డి రాంరెడ్డి,గ్రామశాఖఅధ్యక్షులు బుర్రహరీష్, గ్రామప్రజాప్రతినిధులు, కాంగ్రెస్‌పార్టీనాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు,

# త్రీ టౌన్,మానకొండూరు పోలీసుస్టేషన్లను సీపీ ఆకస్మిక తనిఖీ





**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 01,ప్రజాజ్యోతి,:** కరీంనగర్ త్రీ టౌన్,మానకొండూరు. పోలీసుస్టేషన్లను మంగళవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ చేశారు,పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.మానకొండూరు పోలీసు స్టేషన్ పరిధిలో గల అన్నీ గ్రామాలను సెక్టార్లుగా, సబ్ సెక్టార్లుగా విభజించి వాటికి గ్రామ పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్ళు రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు,హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు.ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి,త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి, మానకొండూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ,ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రితో కలిసి పని చేస్తా

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల టౌన్, ఏప్రిల్ 1,(ప్రజాజ్యోతి):** జగిత్యాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రితో కలిసి పనిచేస్తాజగిత్యాల జిల్లా కేంద్రం నలువైపుల శరవేగంగా అభివృద్ధి చెందుతున్నధీ.కాంగ్రెస్ పార్టీ హయంలో గతంలో ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ లో భాగంగా జగిత్యాల లో 300 ఎకరాలలో కాడ ఏర్పాటు. 1973-74 లో చల్ గల్ వాలంతరీ కేంద్రం,1980 లో పొలాస వ్యవసాయ పరిశోధన కేంద్రం స్థాపనకు బీజం పడింది. జగిత్యాల పట్టణంలో 14 జోన్ల లో 121 సర్వే నంబర్ లను మార్పు కాంక్రీట్ జంగల్ గా మారిన జగిత్యాల ను పరిసర గ్రామాలను సైతం కలిపి అభివృధి విస్తరణ కు కృషి చేశా.ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవడం అభివృద్ధి చేయటం నా బాధ్యత రాష్ట్రంలో అతి పెద్ద ప్రాజెక్ట్ 4520 డబల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ కాలని.మల్యాల మండలం నూకపల్లి,నర్సింగాపూర్ 188 ఎకరాలను జగిత్యాల మున్సిపల్ లో కలపడం కోసం క్యాబినెట్, అసెంబ్లీ లో తీర్మానం చేయటం జరిగింది,గవర్నర్ ఆమోదం మాత్రమే మిగిలి ఉంది. కేంద్ర పట్టణ,గృహ నిర్మాణ అభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ను గతంలో కలిసి అభివృద్ధి కి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేటం జరిగింది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఎస్.కె కన్సల్టెన్సీ ఆద్వర్యం లో సర్వే పూర్తి అయింది. 350 కోట్ల పైగా నిధులతో అధికారులు డిపిఆర్ సిద్ధం చేయటం జరిగింది ప్రణాళిక ప్రకారం జగిత్యాల పట్టణం అభివృద్ధి. రైతులకు నష్టం కాకుండా మాస్టర్ ప్లాన్ అమలు చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నాం. మాస్టర్ ప్లాన్ ద్వారా రైతులకు ఎలాంటి నష్టం కలగదు. అమృత్ స్కీమ్ లో 3 ఏండ్ల లో ప్రతి ఇంటికి త్రాగు నీరు. యుఐడిఎఫ్ ప్రకారం 1 లక్ష జనాభా ఉన్న పట్టణానికి కేంద్ర రాష్ట్ర భాగస్వామ్యం తో అమృత్ స్కీమ్ అమలు చేస్తూ నిధులు కూడా మంజూరు అయ్యాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువల జ్యోతి లక్ష్మణ్,గోలి శ్రీనివాస్,క్యాదసు నాగయ్య,పద్మావతి పవన్,మల్లవ్వ తిరుమలయ్య, కుసరి అనిల్, కొలగనిసత్యం,శ్రీనివాస్,దుమాల రాజ్ కుమార్,శరత్ రావు,నాయకులు తదితరులు ఉన్నారు.

# మన మెట్ పల్లి యాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే




**మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 1, ప్రజాజ్యోతి:** మెట్ పల్లి పట్టణంలోని ఎస్ఆర్ఎస్పి రామాలయం ఫంక్షన్ హాల్ లో స్కై మోటివ్ సర్వీస్ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పాల్గొని మన మెట్ పల్లి యాప్ ప్రారంభించారు. విద్య, వ్యాపారం, వైద్యం మరే ఇతర ప్రజల అవసరాల నిమిత్తమైన మన మెట్ పల్లి యాప్ ఉపయోగపడుతుందని కోయాల్కర్ అజయ్ అన్నారు. యువత ముందుకు వచ్చి ఇలాంటి చిన్న వ్యాపారాలు నెలకొల్పడం వల్ల అనేక మందికి ఉపాధి లభిస్తుందని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అభినందించారు.

# పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల్ టౌన్,ఏప్రిల్ 1,(ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణ 4వ వార్డ్ లో 57 లక్షల 50 వేలతో జగిత్యాల పట్టణంలో అన్ని వార్డులలో నూతనంగా ఏర్పాటు చేయనున్న కరెంటు స్తంభాల ఏర్పాటుకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్, గోలి శ్రీనివాస్,క్యాదసు నాగయ్యా,క్యాదసు నవీన్,ఈశ్వర్, ఏడిఈ జవహర్ నాయక్,కలేం, ఏఈ లు సతీష్,సంతోష్,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల్ టౌన్, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి):** జగిత్యాల పట్టణ 8వ వార్డు బుడగ జంగాల కాలనీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుదారులకు ఉచిత సన్నబియ్యం పంపిణీ పథకాన్ని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్,సివిల్ సప్లై డిఎం జితేంద్రప్రసాద్, మునిసిపల్ కమిషనర్ స్పందన,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువల జ్యోతిలక్ష్మణ్,గౌలి శ్రీనివాస్,తాజా మాజీ కౌన్సిలర్ మల్లవ్వ తిరుమలయ్య,ఎల్. జి రమేష్,గొపి, ఆవారీ గంగాధర్,వడ్నాల శ్రీనివాస్ భాస్కరరావు,అధికారులు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 1:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కూనారం గ్రామ మాజీ సర్పంచ్ బొటుకు రాజ మల్లమ్మ ఇటీవల మృతి చెందింది మృతురాలి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మంగళవారం రోజున పరామర్శించి సంతాపం వెలబుచ్చారు ఈయన వెంట సింగిల్ విండో మాజీ చైర్మన్ కొట్టే సమ్మయ్య టిఆర్ఎస్ పార్టీ నాయకులు కొల్లూరి రాజమల్లు గిట్ల సుధాకర్ రెడ్డి బోడకుంట్ల తిరుపతి గొర్ల సంతోష్ కుమార్ కుంభం రాజు మంథని రాజయ్య గూట్ల అశోక్ కడెం శ్రీశైలం బందెల శంకర్ పవన్ రవి కుమార్ మొగిలి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంగపుత్ర జాతిలో మెరిసిన మట్టిలో మాణిక్యం


**జగిత్యాల టౌన్,ఏప్రిల్ 1,(ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దోనూర్ గ్రామానికి చెందిన బోరే అర్చన ఎంతో కష్టపడి చదివి ఎలక్ట్రికల్ ( ఏఈ ) ఉద్యోగాన్ని సాధించడం జరిగింది. సముద్రాల తిరుపతి మాట్లాడుతూ కృషితో పట్టుదలతో పనిచేస్తే విజయం సొంతం అవుతుందని అర్చన నిరూపించారు,దోనూరు ఒక చిన్న గ్రామం,కనీస పదో తరగతి చదువుకునే సౌకర్యా%శీ% లేని గ్రామం, అటువంటి గ్రామం నుండి గంగపుత్రుల జాతి ముద్దుబిడ్డ కృషితో పట్టుదలతో చదువుకొని ఉద్యోగం సాధించడం అభినందనైన విషయం.అందుగాను మంగళవారం రోజున గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ అధ్యక్షులు సముద్రల తిరుపతి మరియు తెలంగాణ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అరుమాళ్ళ పవన్ అభినందించి సాల్వతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో



దోనూరు కుల పెద్దమనుషులు గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ దోనూరు అధ్యక్షులు బోరే రమేష్ ఉపాధ్యక్షులు బోరే సత్తన్న బోరే రమేష్ మహిళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షురాలు చిట్యాల లక్ష్మి ఉపాధ్యక్షురాలు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణం

**- హాజరైన జువ్వాడి కృష్ణారావు**





**మల్లాపూర్ ఏప్రిల్ 01, ప్రజాజ్యోతి:** మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం ఆలయకమిటి సభ్యులు మహా అన్నదాన కార్యక్రమన్ని నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి జువ్వాడి కృష్ణారావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే డాక్టర్ రేగొండ రాజేష్, ఏడి మనోహర్, గోపిడి శ్రీనివాస్ , పుంద్రా శ్రీను, బాపు రెడ్డి, లక్ష్మణ్, పెండం నరేష్, హరీష్,పాల్గొన్నారు. వీరిని ఏఎంసీ చైర్మన్ పుష్పలత నర్సయ్య, విడిసి సభ్యులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామభక్తులు వీడీసీ సభ్యులు సతీష్ రెడ్డి, విజయ్,అంజయ్య, సాయి రెడ్డి, శ్రీనివాస్,వెంకటేష్, భూమారెడ్డి,రాజమల్లయ్య, కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, దేవయ్య,బుచ్చిరెడ్డి,కొమురయ్య, రాజ తిరుపతి,సాగర్,మోహన్, గంగాధర్ పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన పండగల సన్న బియ్యం పంపిణీ

**- అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి**

**- సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి**





**చిగురుమామిడి ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం గ్రామాల్లో పండుగ వాతావరణంలో ప్రారంభమయ్యాయి.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంతోపాటు సుందరగిరి,ఇందుర్తి, నవాబుపేట,తదితర గ్రామాల్లో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, చిగురుమామిడి తహసిల్దార్ ముద్దసాని రమేష్ లు కొబ్బరికాయలు కొట్టి,రిబ్బన్ కట్ చేసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ధనవంతులు తినే సన్నబియ్యాన్ని పేదవారు తినాలనే మహోన్నత లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు ప్రారంభించిందని తెలిపారు.పేదలకు సన్న బియ్యం అందించాలనే లక్ష్యంతో నిరంతరం పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ నాయకులు,పేద ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.అర్హులైన ప్రతి ఒక్కరు సన్నబియ్యాన్ని రేషన్ షాప్ నుండి తీసుకెళ్లి తినాలని పిలుపునిచ్చారు.రేషన్ షాపుల్లో డీలర్లు సమయపాలన పాటిస్తూ రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలని,ఎవరికి కూడా దొడ్డు బియ్యం పంపిణీ చేయకూడదని,రేషన్ దారులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని తహసిల్దార్ రమేష్ డీలర్లకు సూచించారు.ఈ కార్యక్రమాలలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొడిగె పరశు రాములు,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,చింతపుల నరేందర్ పటేల్,ఎనగందుల లక్ష్మణ్,వంగ కనకయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణు,సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు శ్రీమూర్తి రమేష్,ప్రవీణ్,మాజీ ఉపసర్పంచ్ జీల సంపత్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అందె సురేష్,మహమ్మద్ బాబు మియా,బండోజు రాజేందర్, పోటు మల్లారెడ్డి,జిల్లెల్ల రమేష్, గందె రాజయ్య, కక్కెర్ల వెంకటేశం గౌడ్,జీల శ్రీకాంత్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# 71 వ సారి రక్తదానం చేసిన జగిత్యాల యువకుడు




**జగిత్యాల,ఏప్రిల్ 1,(ప్రజాజ్యోతి):** మంగళవారం రోజు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ జగిత్యాల బ్లడ్ బ్యాంకులో 71వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేసిన కనపర్తి రవి.

# రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ

**ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పింగిళి రాకేష్ ముదిరాజ్**

**జమ్మికుంట, ఏప్రిల్1( ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం ను



జమ్మికుంట మండలంలోనికొరపల్లి గ్రామంలో ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పింగిళి రాకేష్ ముదిరాజ్ప్రారంభించి, లబ్ధిదారులకు అందజేశారు.. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ ప్రతి పేదవాడు కూడా సన్న బియ్యం తినాలి అని రాష్ట్ర ప్రభుత్వం భావించి చేపట్టినటువంటి పథకం నిరుపేదలకు ఉచితంగా అందించడం తో కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నదని అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పరుశురాం,శ్రీనివాస్,కుమార్,శ్రీనివాసరెడ్డి, ద్రమౌళి,జంపయ్య,లింగయ్య, తదితరులు పాల్గొన్నారు

# దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులను ఆపాలి

**ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలి**

**ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక డిమాండ్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్ 01:** దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులను ఆపాలని ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని, ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక డిమాండ్ చేసింది. ఆదివాసీలపై దాడులకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం నాడు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక కన్వీనర్ లు ముడిమడుగుల మల్లన్న, జిన్నా%శీ% ప్రసాద్, గుమ్మడి కొమురయ్య, తాళ్లపల్లి లక్ష్మణ్, రామిళ్ల బాపు శ్రీపతి రాజగోపాల్ లు మాట్లాడుతూ ఆదివాసీలకు అన్ని ప్రతిపక్ష పార్టీలు, వామపక్ష,పౌర,ప్రజాస్వామిక, వర్గాల ప్రజలు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.అడవులలోని కొల్లాది సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని, అందులో భాగాంగానే చిన్న పసి గుడ్డు మొదలు పండు ముసలి వరకు దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నదని ఆరోపించారు. దినికోసం ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలు,దళితులు,మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు గుమ్మడి వెంకన్న, అసంఘటిత కార్మిక సంఘం బాపన్న , రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం, ప్రజా ఫ్రంట్ జిల్లా కో కన్వీనర్ గాండ్ల మల్లేశం, కొంతం రాజు, రైతు సంఘం నాయకులు ఎరుకల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి మున్సిపాలిటీలో 84 శాతం పన్ను వసూల్లు




చొప్పదండి ఏప్రిల్ 1( ప్రజాజ్యోతి):: చొప్పదండి మున్సిపాలిటీ పన్నుల వసూళ్ల లక్ష్యంలో భాగంగా 84 శాతం వసూలు చేసి పురోగతి సాధించిందని కమిషనర్ కే నాగరాజు పేర్కొన్నారు. 2024- 25 సంవత్సరానికి పన్ను బకాయిలు 2.40 కోట్లు ఉండగా 2.02 కోట్లు వసూలు చేశామని తెలిపారు. దీంతో కేంద్ర ప్రభుత్వ 15 ఆర్థిక సంఘం నిధులు ఒక కోటి రూపాయలు విడుదల అవుతాయని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ పన్ను చెల్లింపు దారులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

**అధిక ఉష్ణోగ్రతల వల్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి :**

అధిక ఉష్ణోగ్రతల వల్ల చొప్పదండి పట్టణ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ నాగరాజు కోరారు. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండలో తిరగవద్దని సూచించారు. తిరగవలసి వస్తే టవల్, టోపీలు ధరించాలని, ఎక్కువగా నీరు త్రాగాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.

# చరిత్రలో నిలిచిపోయే పథకం సన్నబియ్యం పంపిణీ పథకం..

## - పేదవాడి కడుపు నింపడానికై సన్నబియ్యం పథకం

## -నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్



**జమ్మికుంట, ఏప్రిల్1( ప్రజాజ్యోతి ):**
వరి వేస్తే ఉరి అని చెప్పిన మాటల నుండి పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టే స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో తీసుకువచ్చామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం ఇల్లందకుంట మండల పరిధిలోని టేకుర్తి,రాచపల్లి,సిరిసేడు గ్రామాల్లో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు ఉచిత సన్న బియ్యం పథకాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే విధంగా సన్నబియ్యం పథకాన్ని రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ వేదికగా ప్రారంభించారని,ధనిక,పేద తేడాలేకుండా ప్రతి రేషన్ కార్డు కలిగిన లబ్దిదారుడికి సన్న బియ్యాన్ని అందజేస్తామని అన్నారు.పేదల కోసం ఏ ప్రభుత్వం చేయని మంచి పనిని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రమే చేశామని అన్నారు.మన దగ్గర పండిన పంటను ఇతర దేశాలకు సైతం ఎగుమతి చేయడం శుభసూచకమని,భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు.సన్న బియ్యం లాంటి పథకాన్ని అమలు చేసినందుకు సిఎం రేవంత్ రెడ్డి,సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హుజురాబాద్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎస్సై రాజేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ

# సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కంది శ్రీనివాస్

**చిగురుమామిడి ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి):**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కంది శ్రీనివాస్ చిగురుమామిడి ఎస్ఐ బండి రాజేష్ ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ కు శాలువా కప్పి స్వీట్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషి చేయాలని సూచించారు.

# యూనివర్సిటీ భూములు అమ్మకానికి పెడితే క్షమించేది లేదు

## -మాజీ జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్



**జమ్మికుంట, ఏప్రిల్1 (ప్రజాజ్యోతి ):**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మకానికి పెట్టడం అత్యంత దౌర్భాగ్య చర్య అని జమ్మికుంట మాజీ జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో విశ్వవిద్యాలయాలు క్రియాశీలక పాత్ర పోషించాయని, విశ్వవిద్యాలయ విద్యార్థుల పోరాటాల మూలంగానే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని వారి సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత యువతకు నిరుద్యోగులకు ,ఉద్యోగాలు వస్తాయని ఎంతగానో ఆశించారని కానీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములు, విశ్వవిద్యాలయ భూములను అమ్మి వాటిని సొమ్ము చేసుకుని ప్రజాపాలన చేయడం అత్యంత దౌర్భాగ్యమని మండిపడ్డారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మడమే కాకుండా రాబోయే రోజులలో అన్ని జిల్లాల్లోని యూనివర్సిటీ ల భూములను, ఇంటర్,డిగ్రీ కళాశాలకు చెందిన ప్రభుత్వ భూములు కూడా అమ్మడానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వెనకాడదని ఎద్దేవా చేశారు.. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి పాలన ప్రజా సమస్యలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపైన దృష్టి సారించాలని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. యూనివర్సిటీ భూమిలో జోలికి పోతే ఎంత పెద్ద నాయకుడైనా భూస్థాపితం కావాల్సిందని వారు హెచ్చరించారు.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీలో అమలు చేయలేక ప్రజల విశ్వాసం కోల్పోయారని అన్నారు..

# మీసేవ కేంద్రాలలో అధిక ఛార్జీల వసూలు

## కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్హెచ్ఆర్సీ రాష్ట్ర కార్యదర్శి ఓడేటి. చంద్రశేఖర్ డిమాండ్



**రామగిరి, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి) :** సామాన్య ప్రజలకు ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తేవడానికి ఏర్పాటు చేసిన మీసేవ కేంద్రాలు, అధిక ఛార్జీలను విధిస్తూ ప్రజలను ఆర్థికంగా ఇబ్బంది పెడుతున్నాయని జాతీయ మానవ హక్కుల కమిషన్ (%చీం=ఱ%) రాష్ట్ర కార్యదర్శి డేటి.చంద్రశేఖర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన రేట్ల పట్టిక అందుబాటులో ఉన్నప్పటికీ, చాలా మీసేవ కేంద్రాల్లో అవి పాటించకుండా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. ప్రజలు దీనిపై ప్రశ్నించినా, "మీ ఇష్టమైన చోట చెప్పుకోండి" అనే విధంగా నిర్వాహకులు నిర్లక్ష్యంగా స్పందిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాజీవ్ యువ వికాసం, ఎల్ఆర్ఎస్ వంటి ప్రభుత్వ పథకాల కోసం మీసేవ కేంద్రాలను ఆశ్రయించిన ప్రజలు అధిక చార్జీలతో నిరుత్సాహానికి గురవుతున్నారు. ముఖ్యంగా నిరుద్యోగ యువత, మధ్యతరగతి ప్రజలు అధిక ఖర్చును భరించలేక తమ దరఖాస్తులను వెనక్కి తీసుకుంటున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం మీసేవ కేంద్రాలపై కఠినంగా నిఘా పెట్టి, అధిక రుసుములు వసూలు చేస్తున్న కేంద్రాలపై తగిన చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భారం లేకుండా, మీసేవ కేంద్రాల నిర్వహణను పర్యవేక్షించాలని కోరారు.

# తెలంగాణలో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక అడుగు

## - మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్



**రామగిరి, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి) :**తెలంగాణ ప్రజా పాలనా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 80% పైగా ఉన్న పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించుకుంది. ఈ ప్రక్రియ దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో అమలు కావడంతో, రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఐటి, పరిశ్రమల శాఖ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఈ పథకాన్ని ప్రారంభించారు. ఏప్రిల్ 1 నుండి ఈ పథకం రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి రానుందని తెలిపారు. ఈ సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల.తిరుపతి యాదవ్ మంగళవారం రామగిరి మండల కేంద్రంలో మాట్లాడుతూ, పేదవారి కడుపు నింపాలనే సంకల్పంతో ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా పీడీఎస్ ద్వారా సరఫరా అయ్యే బియ్యాన్ని మిల్లర్లు, దళారులు అక్రమంగా రీసైక్లింగ్ చేసి లాభాలను గడించారని, అలాంటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ఈ పథకం ఎంతో కీలకమని పేర్కొన్నారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా రాష్ట్రంలోని పేద ప్రజలకు మెరుగైన పోషకాహారం లభిస్తుందని, దీని అమలుతో కాంగ్రెస్ ప్రజా పాలనా ప్రభుత్వం పేదవర్గాల మన్ననలు పొందుతుందని తెలియజేశారు. ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి లాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తీసుకున్న ఈ నిర్ణయం, సుదీర్ఘ కాలం పాటు ప్రజలకు ఉపయోగకరంగా మారుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# ఇల్లందకుంట దేవస్థానంపై ప్రభుత్వం చిన్నచూపు

- దేవస్థానానికి కమిటీ ఈ సంవత్సరం కూడా లేనట్టేనా.-5రోజుల్లో బ్రహ్మోత్సవాలు... ఆలయ కమిటీ ఊసే లేదు.
- ఆలయ కమిటీకి కనీసం రెండేళ్ళ కాల వ్యవధి ఇస్తేనే ఆలయ అభివృద్ధి సాధ్యం-6ఏళ్లుగా అధికారుల పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలు-
- మాజీ మంత్రి ఈటల తోనే కమిటీ కనుమరుగు.-ఈటల హయాంలోనే దేవస్థానం అభివృద్ధి
- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హామీలు ఎక్కడ..-టెంపుల్ సిటీ.. చిల్డ్రన్ పార్క్ నిర్మాణం ఎప్పుడో
- 50లక్షల చౌరస్తా కి ముహూర్తం ఎప్పుడో- మండి పడుతున్న భక్తులు



**ఇల్లందకుంట, ఏప్రిల్1(ప్రజా జ్యోతి):**
ఇల్లందకుంట అపర భద్రాద్రి గా పేరుగాంచిన శ్రీ సీతా రామచంద్రస్వామి దేవస్థానానికి ఆలయ కమిటీ ఈ సంవత్సరం లేనట్టేనా...? మరో 5రోజుల్లో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుంది అయిన ఆలయ కమిటీ ఊసే లేదు... రేపు మాపు అనే సారికి ఆశావాహుల ఆశలు అడియాశలు గానే మిగిలాయి.. 2018లో పాలకవర్గ కమిటీ చైర్మన్ ఎక్కటి సంజీవరెడ్డి పని చేశారు. 2019లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కమిటీ ప్రకటించలేదు. 2020-21లో రెనోవేషన్ కమిటీ చైర్మన్ గా ఎక్కటి మధుసూదన్ రెడ్డి ని ప్రకటించిన కొవిడ్ వల్ల బ్రహ్మోత్సవాలు హంగులు ఆర్భాటాలు లేకుండా ఆలయ ప్రాంగణంలో కొంత మంది భక్తుల మధ్య కల్యాణం జరిపించారు. 2019 నుంచి 2024 వరకు అధికారుల పర్యవేక్షణలోనే బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ నేతృత్వంలో ఆలయ కమిటీ కోసం మంత్రి కొండ సురేఖను కలిసి కమిటీ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేసినప్పటికి ఆలయ కమిటీ రాకపోవడంతో ఈ సారి కూడా సాదాసీదాగా నే బ్రహ్మోత్సవాలు ఉంటాయని భక్తులు ఓ అంచనాకు వచ్చారు..

**మాజీ మంత్రి ఈటల తోనే కమిటీ కనుమరుగు..**

ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకుప్రతి ఏటా ముందస్తు గా కార్యకర్తలను సమన్వయ పరిచి అలయకమిటి నియమించి వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించేది..ఈటల నేతృత్వంలో చివరగా 2018లో ఆలయ కమిటీ చైర్మన్ గా భోగంపాడు కి చెందిన సంజీవరెడ్డి పని చేశారు.. 2019లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కమిటీ ప్రకటించలేదు. 2020-21లో రెనోవేషన్ కమిటీ చైర్మన్ గా ఎక్కటి మధుసూదన్ రెడ్డి ని ప్రకటించిన కొవిడ్ వల్ల బ్రహ్మోత్సవాలు హంగులు ఆర్భాటాలు లేకుండా ఆలయ ప్రాంగణంలో కొంత మంది భక్తుల మధ్య కల్యాణం జరిపించారు.. అనంతరం రాజకీయ పెనుమార్పులు జరిగి 2021 లో మాజీ మంత్రి ఈటల రాజేందర్ బిఆర్ఎస్ కి, ఎమ్మెల్యే రాజీనామా చేయగా అప్పటి నుండి నేటి వరకు ఇల్లందకుంట దేవస్థానం కి అలయకమిటి ఏర్పాటు లేదు.. బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఎవరికి చైర్మన్ పదవి ఇచ్చిన మిగతా కార్యకర్తలలో వ్యతిరేకత వచ్చి పార్టీకి దూరం అవుతారేమో అని కమిటీ ప్రకటించలేదు.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదే కోవలోకి వెళ్తుందా అనే అనుమానాలు కార్యకర్తలకు ప్రజలకు వస్తున్నాయి.. ??

**ఈటల హయాంలోనే దేవస్థానం అభివృద్ధి :**ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మాజీ మంత్రి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే గా ఉన్నపుడే దేవస్థానం అభివృద్ధికి నోచుకుంది.. దేవస్థానం ప్రాంగణంలో మెయిన్ రోడ్డు పక్కన ఉన్న అన్ని షాప్స్ తొలగించి శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణం చేసే ప్రదేశం లో చలువ పందిరి ఏర్పాటు తో అదనపు ఖర్చు వస్తుందని ఆలోచన చేసి అతిపెద్ద రేకుల షెడ్ నిర్మాణం చెప్పట్టి, మార్బుల్స్ బండని నిర్మాణం చేశారు.. పక్కనే ఉన్న చెరువు ని మినీ రిజర్వాయర్ గా తీర్చిద్దిది పిల్లల కోసం పార్క్ నిర్మించి పిల్లలకు, భక్తులకు మంచి ప్రశాంత వాతావరణం కల్పించారు.. దీనితో కల్యాణం సమయం లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా బ్రహ్మోత్సవాలు నిర్వహించారు.. అనంతరం సుమారు 3నెలల పాటు భక్తులు శ్రీరామునికి మొక్కులు చెల్లించి వంటలు చేసుకోడానికి సౌకర్యం కల్పించారు.. ఆ తరువాత ఇప్పటి వరకు ఆలయంలో భక్తులు ఇచ్చే విరాళాలు, వస్తువుల వితరణ తప్ప ఎలాంటి అభివృద్ధి లేదు..

**ఆలయ కమిటీకి రెండేళ్ళ**

**కాల వ్యవధి ఇస్తేనే ఆలయ అభివృద్ధి సాధ్యం :**

ఆలయ పాలక మండలి ఏర్పాటు చేస్తేనే దేవస్థానంలో అభివృద్ధి సాధ్యం అవుతుంది.. రెనోవేషన్ కమిటీ ఏర్పాటు చేయడం ద్వారా ఎలాంటి అభివృద్ధి కి చోటు ఉండడం లేదు..రెనోవేషన్ కమిటీ కాలవ్యవది 90రోజుల ఉండడంతో వారికి దేవస్థానంలో వివిధ కార్యక్రమాల పై అవగాహన వచ్చే లోపే గడువు ముగుస్తుంది.. కమిటీ వచ్చిన కార్యక్రమాల నిర్వహణ మాత్రం ఆలయ అధికారులచే కొనసాగుతాయి.. ఎప్పటికైనా ప్రకటించే ఆలయ కమిటీ పాలకమండలి కనీసం రెండు సంవత్సరాల కాలవ్యవది తో ప్రకటించాలని ఆశావాహులు కోరుకుంటు న్నారు.. దీనితో తమ హయాంలో అభివృద్ధి చేయుటకు రకరకాల ప్రయత్నాలు చేసి అభివృద్ధి కి పాటుపడే అవకాశం ఉంది.

**ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హామీలు ఎక్కడ....?**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీలో ఉన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇల్లందకుంట దేవస్థాన అభివృద్ధి కి ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చ లేదని మండల ప్రజలు చర్చిస్తున్నారు.. కరీంనగర్ జిల్లాలోనే పెద్దదైన ఇల్లందకుంట దేవాలయ అభివృద్ధి కి 25 కోట్ల బడ్జెట్ తో టెంపుల్ సిటీగా తీర్చిదిద్దుతానని, మినీ యాదగిరి వాలే అద్భుతంగా తయారు చేస్తానని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హామీ ఇచ్చారు. దేవస్థానానికి ఉన్న 20 ఎకరాలలో పక్కనే ఉన్న మినీ రిజర్వాయర్ ని టూరిజం స్పాట్ గా పునర్నిర్మిస్తామని, చిన్న పిల్లలకు పార్క్ మరింత అభివృద్ధి చేస్తానని, దీని ద్వారా జాతర బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు, చిన్నపిల్లలకు ప్రశాంతంగా ఆనందంగా గడపడానికి ఉపయోగపడుతుందని తెలిపారు..ఇల్లందకుంటలో ఉన్నటువంటి ప్రస్తుత చౌరస్తాని 50 లక్షల వ్యయంతో అద్భుతమైన చౌరస్తాగా నిర్మిస్తానని హామీ ఇచ్చారు. కానీ గెలిచిన నాటి నుండి ఇది రెండో బ్రహ్మోత్సవాలు అయినప్పటికీ అభివృద్ధి కి నోచుకోలేదు అసెంబ్లీ లో నిధులు అడగలేదు.. గత ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నిర్మించిన మినీ రిజర్వాయర్ పిల్లల పార్క్ నిర్వహణ సరిగా లేక ఆట పరికరాలు పూర్తిగా పనికి రాకుండా పోయాయి వాటిని మరమ్మతులు చేసిన నాధుడు లేడు.. ఇల్లందకుంట నుండి సిరిసేడు వెళ్లే ప్రధాన రహదారి పై సైడ్ డ్రైనేజీ లేక గృహ సముదాయాల నుండి వచ్చే మురికి నీరు రోడ్డు పైకి వచ్చి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదాలు సంభవిస్తున్నాయి అని ఎన్ని సార్లు వార్త పత్రికల్లో వార్తలు వచ్చిన ఇప్పటికి ఎలాంటి మార్పు లేదు..ఇప్పటికైనా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చొరవ తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.






# ఎస్సై రాజేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బీఎస్పీ మండల అధ్యక్షుడు శ్రావణ్...



**చిగురుమామిడి ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి):**
:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడిగా ఇటీవల నియమాకమైన ఎనగందుల శ్రావణ్ కుమార్ చిగురుమామిడి ఎస్ఐ బండి రాజేష్ ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ కు శాలువా కప్పి స్వీట్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషి చేయాలని సూచించారు.

# కాంగ్రెస్ సిరిసేడు గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు ని సన్మానించిన వొడితల ప్రణవ్



**జమ్మికుంట, ఏప్రిల్1( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట మండలోని సిరిసేడు కాంగ్రెస్ గ్రామ శాఖ కమిటీ ఎన్నిక సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.. గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గా పుట్ట రాజు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా మంగళవారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ శాలువా తో సన్మానించారు.. అనంతరం వొడితల ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పనిచేసే కాంగ్రెస్ అభ్యర్థులని గెలిపించడానికి కృషి చేయాలని తెలిపారు.. తన నియమాకానికి కృషి చేసిన వొడితల ప్రణవ్ కి, మండల అధ్యక్షుడు పెద్ది కుమార్, కార్యకర్తలకు పుట్ట రాజు ధన్యవాదాలు తెలిపారు..

## మోటార్ సైకిల్‌ను
# ఢీ కొట్టిన కారు

**మృతుడు తలకి బలమైన రక్త గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి**



**ధర్మపురి (ఏప్రిల్ 01)ప్రజా జ్యోతి**
:సోమవారం రోజున రాత్రి అందాజ 8.30 గంటల సమయంలో మృతుడు తోందుర్తి రాజేందర్(30 సంవత్స రాలు),తుమ్మనాల గ్రామస్థుడు మృతుడు ధర్మపురి లోని వెంకటేశ్వర షాప్ లో సేల్స్ మేనేజర్ గా విధులు ముగించుకొని తన మోటార్ సైకిల్ నెం టీ యస్ 21యచ్ 8717 గల దానిపై ఇంటికి తిరిగి వెళుతుండగా సుమారు రాత్రి 8:30గంటలకు ధర్మపురి గ్రామ శివారులోని నరసయ్య పల్లి బస్టాండ్ వద్దకు చేరుకునేసరికి ధర్మపురి నుంచి జగిత్యాల వైపు వెళ్తున్న బ్రీజా కారు నె%శీ% టీ యస్ 19 జి 0863 అనే కారు ను దాని డ్రైవర్ తమ్మడి వినోద్ గుడి రేపు గ్రామం, మండలం దండపెల్లి అను డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా కారు నడిపి రాజేందర్ మోటార్ సైకిల్ ను వెనకాల డి కొట్టగా మృతుడు కిందపడి, తలకి ఇతర భాగాలలో బలమైన రక్త గాయాలు అయ్యి అక్కడికక్కడే చనిపోయినాడు. మృతిని భార్య తోందుర్తి గంగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభింటము జరిగింది అనిసబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ధర్మపురి పి ఉదయ్ కుమార్ తెలిపారు.

